# సంగమం!

**విద్వాన్ షీలాదేవి**

'నాన్నగారికి ;

లక్ష్మణరేఖల వంటి మీనిర్ణయాలని శిరసా వహించి, నూతన సమాజ సృష్టికి నాందిపలికే నా ఆదర్శాలని వదులుకోడానికి నా మనస్సాక్షి అంగీకరించడంలేదు. అందుకే ఈ తుదినిర్ణయం తీసుకున్నాను.

ఈనాటి యువతరం మానసికంగా ఎంతో ఎదిగింది. దేశంలో సామాజికంగానూ రాజకీయపరంగానూ ఎన్నో మార్పులూ చేర్పులూ వస్తున్నాయి. ఇటు యువతులూ, అటు యువకులూ వరకట్నానికివ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించేరు. కట్నకానుకలు పుచ్చుకోకుండా పెళ్ళిళ్ళుజేసుకోడానికి ఎందరో యువకులు నడుంకడుతున్నారు. ఇహనైనా మీ పాతచింతకాయ పచ్చడి ఆచారాలకి అవ్యాజాలకి స్వస్తి చెప్పి నూతనాధ్యాయ సృష్టికి చేయూతనివ్వగలరని ఆశిస్తున్నాను.

మీ నిర్ణయం మార్చుకుంటే నా దృక్పథాన్ని సహృదయంతో అర్థంజేసుకుంటే ఆ విషయం పత్రికా ప్రకటనద్వారా తెలియజెయ్యండి. అప్పుడే నేనీ ఇంట్లో అడుగు పెడతాను. అంతవరకూ మీకు నా మొహం చూపించను. ఇంతవరకూ నన్ను చదివించి, స్వయం జీవనోపాధికి మార్గదర్శకులైన మీకు సదాకృతజ్ఞుణ్ణి. ఉంటాను.

ఇట్లు

కుమారుడు—పుష్పనాథ్'

ఉత్తరం ముగించి చేతి గడియారం చూసుకున్నాను రాత్రి ఎనిమిది గంటలు : అప్పటికే ఇంట్లో అందరూ ఆదమరిచి నిదరబోతున్నారు. సాధారణంగా పల్లెటూళ్ళలో చీకటి పడగానె భోజనాలు ముగించి నిద్రపోవడం రివాజు ఏడు గంటలకల్లా ఊరు సదుమణుగుతుంది :

ఉత్తరంమడిచి లేచాను బల్లమీద లాంతరు వెలుగుతోంది. ఉత్తరాన్ని బల్లమీద పెట్టి, ఎగిరిపోకుండా దానిమీద లాంతరు ఉంచాను. కావలసిన వస్తువులతో రెడీగా ఉన్న ఎర్ బేగ్ అందుకుని గదిలోంచి ఇవతలికి వచ్చాను. గోడవారగా మంచంవేసి పడుకున్నారు నాన్న. మరోపక్క అమ్మా, చెల్లాయీ ఆదమరచి నిద్రిసున్నారు.

సవ్వడికాని అడుగులతో తలుపువైపు నడిచాను. నాన్నగారికెక్కడ మెలకువ వస్తుందోనని ఓ పక్క గుండె దడదడమంటూనే ఉంది ఆయన ముందే ముక్కోపి. తనమాట కాదని ఇలా అర్థరాత్రి ఇలువిడిచిపోతున్నానని తెలిస్తే అగ్గిమీద గుగ్గిలం కాకమానరు.

నిశ్శబ్దంగా గడియతీసి తలుపు తెరిచి అవతల పడ్డాను. అరుగుమీద ముసలి పాలేరు ముసుగుతన్ని గుర్రుకొడుతన్నాడు. తలుపు జేరవేసి వాణ్ణి లేపాను.

మాట్లాడవద్దని సైగజేసి "అలా రామనాథం ఇంటికెళ్ళొస్తాను. ఆలస్యం కావచ్చు. నువ్వు లోపలికెళ్ళి తలుపేసుకొని పడుకో. నేవచ్చాక తప్పుడుకాకుండా తియ్యాలి. లేకుంటే నాన్నకు నిద్రాభంగమౌతుంది." అన్నాను భుజానికి వేలాడుతున్న ఎర్ బేగ్ వాడికి కనిపించకుండా జాగ్రతపడుతూ.

కళ్ళు నలుపుకుంటూ తలూపి, లోనికెళ్ళాడు. ఊరు పూర్తిగా సద్దుమణిగిఉంది. అక్కడక్కడా వీధి లాంతర్లు కునికిపాట్లు పడుతూ చీకటిలో సంకుల సమరం జేస్తున్నాయి. గబగబ అడుగులువేస్తూ ఊరుదాటి రోడుమీదకి వచ్చాను. అక్కణ్ణించి రెండు మైళ్ళు నడిస్తే రైల్వే స్టేషన్ వస్తుంది. సరిగ్గా పన్నెండు గంటలకుంది హైద్రాబాద్ పేసింజర్.

చుట్టూ మసక చీకటి కీచురాళ్ళరొద. బాల్యంనించీ ఈదారి అలవాటైనదే. జేబులోంచి సిగరెట్ తీసి అంటించాను. ఎంత వద్దనుకున్నా గతంలోకి కదిలాయి లోచనలు. మనిషికి ఎకాస్త ఏకాంతం దొరికినా కందిరీగల్లా చుటుముడతాయి 'దా గతాలు ;

పెళ్ళంటూ చేసుకుంటే కట్నరహితంగా చేసుకోవాలని చదువుకునే రోజుల్లో గట్టిగా అనుకునేవాణ్ణి. కట్నం తీసుకుని ఒకరికి అమ్ముడుపోడం నాతత్వానికి విరుద్ధం సిటీలో చదువు ముగించుకుని ఇంటికి రాగానే పొరుగూళ్ళో నాకో సంబంధం చూశాననీ ఫలానా రోజు పెళ్ళిచూపులకెళ్ళాలనీ కట్నం ఇంతనీ చల్లగా చెవిలో ఊదేడు నాన్న.


కట్నాలూ పుట్నాలూ పుచ్చుకుంటేమాత్రం నేను పెళ్ళిజేసుకోనని కరాకండీగా చెప్పేశాను దాంతో మా ఇద్దరి మధ్యా చిన్న కురుక్షేత్ర అంతర్యుద్ధం జరిగింది ఆ సంఘటనతో నాలో పంతం హెచ్చి, కనవాళ్ళందర్నీ వదులుకుని ఇలా వచ్చేశాను పట్నంనించి తెచ్చుకున్న డిగ్రీ చేతబట్టుకుని తిరిగి పట్నానికే ప్రయాణమౌతున్నాను.

సిగరెటు చివరంటాకాలి, చేయి చురుక్కుమనడంతో ఆలోచనలు చెదిరిపోయాయి. అప్పటికే సగందూరం వచ్చేశాను. దూరాన రైల్వే స్టేషన్లో వెలిగిపోతున్న లైట్లు మిణుకు మిణుకుమంటూ కనిపిస్తున్నాయి.

వడి వడిగా అడుగులువేస్తూ, అరగంటలో చేరుకున్నానక్కడికి. స్టేషన్ నిశ్శబ్దంలో మునిగి తేలుతోంది. ఒకరిద్దరు పోర్టర్లు నేలమీద తుండు గుడ్డలు పరుచుకుని కునికిపాట్లు పడుతున్నారు. అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ కాటోలు ఆఫీసులో ఏదో రాసుకుంటన్నాడు.

ప్లాట్‌ఫాంవైపు నడిచాను. అక్కడ మానవమాత్రుడు లేడు. ఓ సిమెంట్ బెంచీమీద

**ఒంటరిగా ఉన్న ప్రతి ఆడపిల్ల తన నీడని చూసి తనే భయపడుతుంది. పైగా, ఇటువంటి నిశిరాత్రి నిర్జనప్రదేశంలో అపరిచిత యువకుడు చేరువలో ఉన్నప్పుడు మరీను!**



చతికిలబడ్డాను. ట్రయిన్ రావడానికింకా చాలా టైముంది. వీపు బెంచీ వెనక ఆనించి, అలసట తీర్చుకోసాగాను.

* * *

కృష్ణా ఎక్స్‌ప్రెస్ కాటోలు. దిక్కులు పిక్కటిల్లేలా దనదనమంటూ సాగిపోయింది పట్టాలమీద. ఇప్పుడా ప్లాట్‌ఫాంపై మేమిద్దరం తప్ప మరో నలుసులేదు. ప్లాట్‌ఫాం మధ్య కేవలం ఒకేఒక లైటు వెలుగుతోంది. అందుకే పరిసరాలు ఎక్కువ భాగం చిరుచీకట్లో కప్పి ఉన్నాయి.

ప్లాట్‌ఫాం మొత్తంమీద రెండే రెండు సిమెంట్ బెంచీలు తగలబడాయి. ఒకదానిమీద ఆమె ఒంటిగా, రెండోదానిమీద నేను ఒంటరిగా, మా ఇరువురిమధ్య వెలుగుతోంది ట్యూబ్‌లైట్ ఏకాకిగా!

అలా తాత్కాలిక బంధనం ఒకటి ఏర్పడింది మా ముగ్గురిమధ్య. ఇంతవరకూ ఆ ట్యూబ్‌లైట్ ఒక్కటే కాలుతోందనుకున్నాను. ఇప్పుడిప్పుడే తెలుస్తోంది దానితోబాటు నేనూ కాలుతున్నానని!

మరి....

ఆమె?

తలతిప్పి చూశాను. అదే నిశ్చలత్వం. అదే నిర్వికారం: పైట నిండుగా కప్పుకుని వీపు బెంచీకి ఆనించి ఏదో తీవ్రంగా ఆలోచిస్తోంది. పాతికలోపే ఉంటుంది వయసు. చూడగానే ఎదుటి వ్యక్తిలో సద్భావం కలిగించే ఆకృతి.

చాలాసేపటి క్రితం ఆమె ఒంటరిగా-చేతిలో చిన్న సూట్‌కేస్ పట్టుకువచ్చి అక్కడ కూర్చుంది. మొదట మగాళ్ళు కూడా వెంట ఉన్నారనుకున్నాను. ఇంతసేపైనా ఎవ్వరూ వచ్చే జాడలేదు.

అప్పుడప్పుడూ క్రీగంట నన్ను పరిశీలిస్తోంది. నాలోని భావాలు గమనించడానికి కాబోలు. అది స్త్రీ నైజం. ఒంటరిగా ఉన్న ప్రతి ఆడపిల్లా తన నీడని చూసి తనే భయ తుంది మరి. పైగా ఇటువంటి నిశిరాత్రి నిర్జన ప్రదేశంలో నాలాటి అపరిచిత యువకుడు చేరువలో ఉన్నప్పుడు మరీను.

ఔనూ. ఇంత అందమైన అమ్మాయి, ఇలాటి వేళ ఒంటరిగా ఎలా వచ్చింది? ఎక్కణ్ణించి వచ్చింది? అసలెలా రాగలిగిందీ అని? నా ఆలోచనల్ని తుంచివేస్తూ ఉన్నట్టుండి ఆమె చటుక్కున ఇటు తిరిగి చూట్టంతో, పట్టుబడ్డ

దొంగలా తలతిప్పుకున్నాను. ఆ అమ్మాయి దృష్టిలో నాపట్ల దుర్భావన కలగడం నా కిష్టం లేదు.

ఆమె ఎవ్వరైతే నాకేం? మేమిద్దరం అపరిచితులమైనా, మా ప్లాట్‌ఫాం మాత్రం ఒక్కటే ప్రస్తుతం!

గమ్యం?

గమ్యం ఏదైతేనేం? దేహంలో జీవుడున్నంతవరకూ అన్నీ తాత్కాలికాలే! చివరికి అందరూ చేరే గమ్యం ఒక్కటే కదా?

కాసేపట్లో హౌరా ఎక్స్‌ప్రెస్ రాబోతోంది. అదీ ఆగకుండా వెళ్ళే బాపతే. వేగంగా దూసుకుపోయే బళ్ళేవీ ఇలాటి చిన్న చిన్న స్టేషన్లలో ఆగవు మరి. ఈ రైలు ప్రయాణానికీ, మానవ జీవితానికీ ఎందుకో దగ్గరిసామ్యం ఉంది. మనిషి తన గమ్యం త్వరగా చేరాలనే తపనలో ఎన్నెన్నో వెనకాతల వదిలేసి ముందుకు సాగిపోతుంటాడు.

నా ఆలోచనలన్నీ ఆమె చుట్టే భ్రమరనాదం జేస్తున్నాయి. ఆమె కూడా నా గురించే ఆలోచిస్తోందేమో! నవ్వుకున్నాను. అది కేవలం నా మధుర కల్పన. ఆమె ఇంకేదో ఆలోచిస్తూ ఉంటుంది. ఒక్కసారి పలకరిస్తే?

ఈ ఆలోచన రాగానే నా గుండెలు దడదడమనడం ఆపి, లబ్‌డబ్ మని తాళం మార్చాయి. సవాలక్ష సందేహాలు. ఏమనుకుంటుందో ఏమో! అపార్థం జేసుకోదు కదా? అవమానించదు కదా?

ఈ ఏకాంతం మరీ దుర్భరంగా ఉంది. ఒక్కమారు పలకరిస్తే పోయిందేమిటి? నంజుకుంటానా, కొరుక్కు తింటానా? సాటి మానవుణి. తోచక రెండు కబుర్లాడితే తప్పేమిటి?

ఆమె వైపు చూశా... ఏదో పుస్తకం చదువుతోంది. అప్పుడప్పుడూ ఓరగా నన్ను గమనిస్తోంది. కొంపదీసి పుస్తకంతోబాటు నన్నూ చదవడం లేదు కదా?

లేచి అడుగులో అడుగు వేసుకుంటూ అటు కదిలేను. నేను తనవైపే వస్తుండటం చూసి, బెదిరిన లేడిలా తలెత్తింది. పాపం. ఆమెకేం తెలుసు నా స్థితీ దాదాపు అదేనని! బెంచీని సమీపించాక, అనుకున్నట్టు నాకాళ్లు అక్కడ ఆగలేదు. పైగా వేగం అందుకున్నాయి. ప్లాట్‌ఫాం ఆ కొసకెళ్ళి నిలబడ్డాను.

"అనుకున్నంత మాత్రాన సరిపోదోయ్! దేనికైనా దమ్ములుండాలి!" ఎగతాళి జేసింది మనసు.

ఇప్పటికీ ఏం మించిపోయింది? చూస్కోనా తడాఖా! అనుకుంటా మళ్ళీ అటు కదిలాను. అమె తలెత్తి నన్నే చూస్తోంది. కాళ్ళు వణికాయి. ఈసారి కూడా ఆగకుండా దాటిపోయాను. "పిరికివాడా! కోతలు కోశావే? ఏమైంది?" దెప్పింది మనసు.

నన్ను నేను తిట్టుకున్నాను.

"ఏ .... మం .... డీ!" అన్న పిలుపు నా చెవుల్లో వీణా తంత్రులు మీటింది.

అగి, ఆశ్చర్యంతో వెనుదిరిగాను.

"మీరెక్కడివరకూ వెళుతున్నారు?"

"న్ .... నేనా? .... అదో .... ఆ బెంచీవరకూ!" అన్నాను తడబడుతూ.

"అది కాదండి, మీ ప్రయాణం ఎక్కడివరకూ అని?" అంది ఆమె నవ్వుతూ.

చెప్పాను.




కిటుకు ?

"ఏమిట్రా? ఆ ఉత్తరం చూసుకుని అంత ఆనందపడిపోతున్నావు." అడిగాడు సదానందం, చిదానందాన్ని.

"ఇదేం అలాంటిలాంటి ఉత్తరంకాదు. 'మీ రచన ప్రచురించలేకపోతున్నందుకు చింతిస్తున్నాం' అని ఎడిటర్‌గారు సంతకం చేసిన ఉత్తరం. చిన్న కిటుకుతో ఎడిటర్ ఆటోగ్రాఫ్ సంపాదించాను చూడు" అంటూ పరమానంద పడిపోయాడు చిదానందం.

-జి. వరప్రసాద్ (కాకినాడ)

"ఐతే, మనిద్దరి గమ్యం ఒక్కటే నన్నమాట! ఇక్కడ చచ్చే భయంగా ఉందండీ. నిజానికి మిమ్మల్ని చూసి ఇంతవరకూ భయపడ్డాను. ఇప్పుడే గ్రహించేను మీరు చాలా మంచివారై ఉంటారని!"

ఔనౌను! ఆడపిల్లని చూడగానే కాళ్ళు వణికే వాళ్ళందర్నీ మంచివాళ్ళకిందే జమకడుతుంది లోకం!


"మన బండి రావడానికింకా చాలా టైముంది కూర్చోండి. మాటల్లో టైం తెలియదు" అంది.

చతికిల బడ్డాను బెంచీమీద "మీరీ విశ్రాంతి ఒంటరిగా ఎలా రాగలిగారు? ఎక్కణ్ణించి వచ్చారు?" అడిగాను అందాకట్నించీ తొలిచేస్తున్న సందేహాలు తీర్చుకుందామని.

ఆమె వెంటనే పలకలేదు. కాసేపు ఆలోచించి, తలెత్తింది. "ఇవి నా స్వంత విషయాలే అనుకోండి. ప్రస్తుతం మన మధ్య ఏదో ఒక టాపిక్ నడవాలి కదా? అందుకే చెబుతున్నాను"

ఈ మధ్యే నేను ఇంటర్ పాసయ్యాను. చదువు పూర్తి కాగానే మావాళ్ళు నర్సాపురంలో నాకో సంబంధం చూశారు. వాళ్ళు బాగా ఉన్నవాళ్ళే అనుకోండి. ఐనా, పదివేలు కట్నం అడుగుతున్నారట. మేం ఇచ్చుకునే స్థితికలవాళ్ళమే అనుకోండి. కానీ, కట్నాలు తీసుకునే వాళ్ళంటే నాకు మహా ఎలర్జీ!

బాధపడకండి -శేష





## అనుభవం

"ఏం అనుభవముందయ్యా నీకు?" ...టర్వ్యూకొచ్చిన అభ్యర్థిని అడిగాడు ...నేజర్.

"వినాదాలు రాయగల్ను సార్! అనేక ...స్ వర్డ్ పజిల్స్‌లో బహుమతులొచ్చాయి."

"అదికాదయ్యా! మాకు కావాల్సింది. ...ఫీసు టైమ్‌లో పని చెయ్యగలగాలి."

"అలాగేసార్! అవన్నీ ఆఫీసు టైమ్‌లో నే ...సేస్తా" అన్నాడు అభ్యర్థి!

రంగకవి (తెనాలి)

...దువుకునే రోజుల్లో! నా కాబోయే భర్త ...తాదర్శాలు కలవాడై ఉండాలనీ, కట్నాలకీ ...లకీ దేవిర్లాడని వాడై ఉండాలనీ కలలు ...న్ని. అదే చెప్పేను మా వాళ్ళకి. దాంతో ... పెద్ద గొడవ జరిగింది. ఇచ్చే తాహతు ...ండగా నీకెందుకే ఈ బోడి పంతాలూ? ...దుయ్యబట్టారు నన్ను.

...మరే చెప్పండి. ఈ పెద్దవాళ్ళకెలా బుద్ధి ...ఎలో? ఉన్నది కదా అని ఇచ్చి పిల్ల పెళ్ళి ...న్నాం, అని ఇటు అమ్మాయివాళ్లూ, ఇస్తు ...ు కదా అని పుచ్చుకుంటున్నాం అని అటు ...యి వాళ్ళూ సద్దిం గడుపుకుంటే, ఈ ...చారం ఎన్నటికి రూపు మాసేది?

...కట్నం ఇచ్చుకోలేని మధ్యతరగతి బడుగు ...ల ఇళ్ళల్లో ఎందరో కన్యలు పెళ్ళిళ్ళుకాక, ...యమైన కలలనూ, అందాల ఆశలనూ శిధిలం ...కుని జీవచ్ఛవాల్లా జీవిస్తున్నారు. కట్నం ...దనే నెపంతో కొందరు అత్తలు కోడళ్ళను ...కహింసలు పెట్టి అగ్నికి ఆహుతి చేసిన ...ఘటనలు ఎన్ని జరగడం లేదు. అసరకాన్ని ...ంచలేక, ఎందరు పడతులు ఆత్మహత్యలకు ...కుకోడం లేదు. ఇంతకిమించిన పాశవికత ... ఉంటుందా?

...కట్నం ఇవ్వడం, పుచ్చుకోడం చట్టరీత్యా ...ం! ఐనా, మనుషుల్లో మార్పు రావాలిగానీ ...ు శాసనాలు జేసీ, చట్టాలు సృష్టించీ లాభం

ఏమిటి చెప్పండి? అందుకే మా వాళ్ళకి గట్టిగా బుద్ధి చెప్పాలని నిశ్చయించుకున్నాను. వాళ్ళ నిర్ణయాలు మార్చుకునేవరకూ మళ్ళీ ఆ గడప తొక్కననని ఓ ఉత్తరం రాసిపెట్టి, ఇలా వచ్చేశాను. పట్నంలో మా బంధువులున్నారు అక్కడికే ఇప్పుడు ప్రయాణం!"

"మీరా అబ్బాయిని చూశారా?"

"ఇంకా పెళ్ళి చూపులే జరగందే!

"మీది కరన్‌కోట కదూ?"

"మీకెలా తెలుసండీ?"

"మీ పేరు అమృతవేణి కదూ?"

"ఆశ్చర్యంగా ఉందే! నా పేరెలా తెలుసండీ మీకు?"

"మాది నర్సాపురం! నా పేరు పుష్పనాథ్. దశరథ రామయ్యగారి అబ్బాయిని. వరకట్నానికి వ్యతిరేకంగా మానాన్న మీద తిరుగుబాటు జేసి ఇల్లువదిలి వచ్చేశాను...." అంటూ వివరించాను నా వృత్తాంతం.

"ఆ పుష్పనాథ్ మీరేనా?" ఆశ్చర్యంతో ఆమె కళ్ళు పెద్దవయ్యాయి. లిప్తపాటు మా మధ్య ఏర్పడ్డ ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ హౌరా ఎక్స్‌ప్రెస్ హోరుమంటూ సాగిపోయింది పట్టాల మీద!

*

